

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 27 జూన్ 2023 పేజీలు : 04


# స్పందనలో 646 ఫిర్యాదులు

- స్పందన వినతులు సత్వర పరిష్కారం
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి



స్పందనలో పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 26 ప్రభాతవార్త**

స్పందనలో స్వీకరించిన వినతులకు సంబంధించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పరిష్కార మార్గాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా నిర్ణీత గడువులోగా నాణ్యత ప్రమాణాలు పాటించి పరిష్కారం చూపాలన్నారు. అలాగే జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చిన అర్జీలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. జగనన్నకు చెబుదాంలో వచ్చే సమస్యలకు సరైన ఎండార్స్‌మెంట్ ఇచ్చినప్పుడే రీ ఓపెన్ శాతాన్ని తగ్గించేందుకు అవకాశం వుంటుందన్నారు. ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో వున్న రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయ, తదితర శాఖలు మరియు మున్సిపల్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా వినతులు పరిష్కరించాలన్నారు. అలాగే జిల్లా కేంద్రానికి తరుచూ ఎక్కువ సంఖ్యలో ప్రజలు హాజరై ఫిర్యాదులు సమర్పిస్తున్నందున డివిజన్, మండల స్థాయిలోనే తహశీల్దార్లు, ఎంపిడిఒలు కూడా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్‌ఎల్‌ఎ, రీ ఓపెనింగ్ లేకుండా అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ, వ్యవసాయం, పంచాయతీరాజ్, హౌసింగ్, ఎస్‌సిబిసిఎల్ సర్వే అండ్ ల్యాండ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మున్సిపాలిటీ, పశుసంవర్ధకశాఖలో అర్జీలు చాలా వరకు పెండింగ్‌లో వున్నాయని సత్వరమే సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేశవనాయుడు, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, వివిధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ షర్మిలమ్మను స్వాగతిస్తాం

- పెంచిన విద్యుత్ చార్జీలపై ఉద్యమాలు చేస్తాం
- ఏపిలో జగన్ మాఫీయా పాలన
- పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

**హిందూపురం, జూన్ 26 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ పాలన మాఫియా రాజ్యంను తలపిస్తోందని, కాంగ్రెస్‌లోకి వైఎస్ షర్మిలమ్మ వస్తే స్వాగతిస్తామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో సోమవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సుధాకర్, సీనియర్ నేత బాలాజీ మనోహర్ నేతృత్వంలో సమావేశం జరిగింది.





మీడియాతో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షులు రుద్రరాజు

ప్రభాతవార్త ప్రతినిధి రుద్రరాజుతో మాట్లాడుతూ జగనన్నవదిలినబాణాన్ని కాంగ్రెస్ జగన్‌పైవదిలేందుకు ప్రయత్నాలు చేస్తుందా అని ప్రశ్నించగా కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్మి ఎవరు వచ్చినా ఆహ్వానిస్తామని బదులిచ్చారు. వైఎస్ షర్మిలమ్మ పార్టీలోకి వస్తే స్వాగతిస్తామన్నారు. జగన్ పాలనపై మాట్లాడుతూ ల్యాండ్, శ్యాండ్, లిక్కర్, మైనింగ్ తదితర రంగాల నిర్వహణ జగన్ తన సొంత మనుషులకు కట్టబెట్టారని విమర్శించారు. విద్యుత్ స్లాబ్ రేట్లు ఏపి ప్రభుత్వం భారీగా పెంచిందని, ఈ నిర్ణయం వెనక్కు తీసుకోకపోతే వామపక్షాలతో కలిసి త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. ఏపిలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ఎక్కడ చూసినా హత్యలు, దాడులు పెరిగిపోయాయన్నారు. డిజిపి చొరవ తీసుకుని సమీక్ష చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ం సమన్వయ కమిటీలనిర్వహణపై చర్చించేందు కు ఇక్కడికి వచ్చినట్లు రుద్రరాజు వెల్లడించారు. చిత్తూరులో మొదలు పెట్టామని ఇప్పుడు ప్రక్రియ హిందూపురంలో చేస్తున్నామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 9 ఏళ్లలో ఏపికి చేసింది ఏమి లేదన్నారు. నాలుగేళ్ల జగన్, బిజెపి కలిసి పనిచేశారన్నారు. ఏపి పర్యటనకు వచ్చినప్పుడు అమిత్‌షా జగన్ పాలన అవినీతి మయం అని చెప్పారని జగన్ ప్రభుత్వ ంపై విచారణ చేయడం లేదని నిలదీశారు. 2024 ఎన్నికల్లో ఏపిలో కాంగ్రెస్ బలమైన శక్తిగా ఎదుగుతుందని జోస్యం చెప్పారు. 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేస్తుందని, రానున్న ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తులు వుంటాయా లేదా అన్న అంశం అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. కేంద్రంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం కైవశం చేసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి ఏపి ఇన్‌చార్జ్ మయ్యప్పన్, స్థానిక ప్రాంత ఇన్‌చార్జ్ గౌతం , ఏఐసిసి సభ్యులు కెటి శ్రీధర్, ఆదిమూర్తి, శ్యామ్‌కిరణ్, సమీవుల్లా, కాలవ హరిత, తదితరులు పాల్గొన్నారు.







# మట్టి మాఫియా.. భూ మాఫియా.. వసూళ్ల మాఫియా..

- నాలుగేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలో జరిగింది ఇదే.. - ఇక్కడ అభివృద్ధి జరిగిందంటే అది ఒక తోపుదుర్తి కుటుంబమే.. - బస్సు యాత్రలో విరుచుకుపడిన టిడిపి నాయకులు - సెల్ఫీ ఛాలెంజ్‌లతో వైసీపీ గుండెల్లో రైళ్లు - బస్సు యాత్రకు భారీ జనస్పందన







బస్సు యాత్రలో పాల్గొన్న టీడీపీనేతలు ,మాట్లాడుతున్న పరిటాల సునీత,శ్రీరామ్‌లు





సెల్ఫీ ద్వారా వైకాపా అక్రమాలను చూపుతున్న పరిటాల సునీత,శ్రీరామ్‌లు

**రాప్తాడు, జూన్ 26 ప్రభాతవార్త**

నాలుగేళ్ల వైసీపీ పాలనలో.. రాప్తాడు నియోజకవర్గంలో మట్టిమాఫియా, భూ మాఫియా.. వసూళ్ల మాఫియా తప్ప సాధించింది ఏమీలేదని మాజీ మంత్రి పరిటాల సునీతతోపాటు ఉమ్మడి జిల్లాలటీడీపీనాయకులు విరుచుకుపడ్డారు. భవిష్యత్తుకు గ్యారెంటీపేరుతో ఉమ్మడి జిల్లా టీడీపీనాయకులు చేపట్టిన బస్సుయాత్ర రాప్తాడు నియోజకవర్గంలో అశేషజనవాహినిమధ్య సాగింది. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ టీడీపీ హయాంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ బస్సు యాత్ర ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి పరిటాలసునీత, పరిటాల శ్రీరామ్‌తో పాటు ఇతర జిల్లా ముఖ్యనాయకులంతా పాల్గొన్నారు. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో జాకీ పరిశ్రమ వద్ద ప్రారంభమైన బస్సు యాత్ర పలు గ్రామాల మీదుగా పేరూరు వరకు బస్సు యాత్ర జరిగింది. ముందుగా జాకీ పరిశ్రమ వద్ద సెల్ఫీ ఛాలెంజ్‌తో ప్రభుత్వానికి సవాల్ విసిరారు. తెలుగుదేశంపార్టీ హయాంలోవచ్చిన భారీ పరిశ్రమను తరిమేసి ఇక్కడ ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2017లో జాకీ పరిశ్రమ మంజూరు చేయడం జరిగిందని, ఈ పరిశ్రమ వలన ప్రత్యక్షంగా 6వేలమందికి, పరోక్షంగా 4వేల మందికి మొత్తం 10వేలమందికి ఉపాధి కల్పించడానికి ఏర్పాటు చేశారన్నారు.

**ఎర్రమట్టి మాఫియాపై విరుకుపడిన టీడీపీ నాయకులు :** రాప్తాడు నుంచి పలు గ్రామాల మీదుగా పాదయాత్ర సాగింది. ముఖ్యంగా గొందిరెడ్డిపల్లిలో ఎర్రమట్టిమాఫియా గురించి మరోసారి బయట ప్రపంచానికి తెలిసే విధంగా టీడీపీ నాయకులు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. గ్రామాల్లో ప్రజలకు రక్షణ లేకుండా పోవడమే కాకుండా కొండలు, గుట్టలకు కూడా రక్షణ లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆ రిజర్వాయర్ల సంగతి ఏంటి..?**

రాప్తాడు నియోజకవర్గంలో రిజర్వాయర్ల పేరుతో ఇక్కడ రైతులను మోసం చేసిన తీరు గురించి టిడిపి నేతలు సూటిగా ప్రశ్నించారు. జనవరి 24న 2018లో తెలుగుదేశం పార్టీ హయాంలోజీవో నెంబర్ 59 తీసుకొచ్చామని, జీడిపల్లి నుంచి అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు నీటినిఎత్తిపోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన ఆనరు. 804 కోట్ల నిధులు మంజూరు చేయడం, పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిని ప్రణాళజక మార్చారన్నారు. అయితే సీఎం జగన్ అట్టహాసంగా దీనికి వర్చువల్ ద్వారా శంఖుస్థాపన చేశారన్నారు. కానీ ఇప్పటి వరకు భూ సేకరణ కూడా జరగలేదన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే మాటలు కోటలు దాటుతాయని చేతలు మాత్రం గడప దాటవన్నారు. కనీసం ఈ ప్రాజెక్టు పూర్తి అయి ఉంటే పేరూరు ప్రాజెక్టుతోపాటు మరో నాలుగు రిజర్వాయర్లకు నీరు చేరి నియోజకవర్గం సస్యశ్యామలమై ఉండేదన్నారు. మొత్తంమీద బస్సు యాత్ర విజయవంతం కావడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించిందని, మరోవైపు వైసీపీ శ్రేణుల్లో ఆందోళన కనిపించిందన్నారు.

# 323 జగనన్న విద్యాకానుక కిట్లు మాయం?

- హెచ్‌ఎం స్వయంగా 843 కిట్లకు సంతకం చేసిన వైనం - ఇప్పటి వరకు కేవలం 520 మంది విద్యార్థులకు మాత్రమే కిట్లు అందజేత - మిగిలిన విద్యార్థులకు ఇంకా కిట్లు రాలేదని చెప్పుకొస్తున్న హెచ్‌ఎం
- ఇది అనంతపురం జిల్లా కేంద్రంలోని కెఎస్‌ఆర్ స్కూల్లోని పరిస్థితి

**అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త**

**ప్రభుత్వం నుంచి పాఠశాలకు సరఫరా అయ్యే ప్రతి వస్తువుకు ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. కానీ ఓ హెచ్‌ఎం నిర్లక్ష్యం వలన 323 జగనన్న విద్యాకానుక కిట్లు మాయం అయ్యాయి. విద్యార్థులకు మాత్రం ఇంకా కిట్లు రాలేదని హెచ్‌ఎం చెబుతుండటం గమనార్హం.**







కెఎస్‌ఆర్ హైస్కూల్ ,షూ ఎందుకు వేసుకురాలేదని విద్యార్థులను అడుగుతున్న డీఈవో ఎం.సాయిరామ్

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా రాష్ట్ర విద్యాశాఖ విప్లవాత్మక మార్పులను తీసుకువస్తుంది. అందులో భాగంగా ప్రతి ఎడాది నూతన విద్యా సంవత్సరం పునఃప్రారంభం రోజు జగనన్న విద్యాకానుక పేరుతో విద్య సామాగ్రిని విద్యార్థులను పంపిణీ చేస్తుంది. రాష్ట్రం నుంచి జిల్లాకు, జిల్లా నుంచి మండల కేంద్రాలకు, మండల కేంద్రాల నుంచి పాఠశాలలకు సరఫరా చేస్తున్నారు. ఏపాఠశాలకు ఎన్ని కిట్లు కావాలన్నది ముందుగానే ఆయా పాఠశాలల హెచ్‌ఎంల ద్వారా తరగతుల వారీగా వివరాలను తీసుకున్నారు. ఆ విధంగానే పాఠశాలలకు కిట్లను సరఫరా చేస్తున్నాయి. అనంతపురం జిల్లా కేంద్రంలోని కెఎస్‌ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు దాదాపు 1000మంది విద్యార్థులకు పైగా చదువుతున్నారు. ఆ పాఠశాలకు 843 కెవికె కిట్లును సరఫరా చేశారు. అందుకు హెచ్‌ఎం ఎంఈవో దగ్గర సంతకంకూడాచేసింది. కానీ పాఠశాలకు మాత్రం 520 కిట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన విద్యార్థులకు ఇంకా అధికారులు కిట్లు సరఫరా చేయలేదని హెచ్‌ఎం చెబుతుండటం గమనార్హం. ఆ హెచ్‌ఎం స్వయంగా 843 కిట్లు తీసుకున్నట్లు ఎంఈవో దగ్గర సంతకం చేసింది. అయితే మిగిలిన 323 కిట్లు ఏమైపోయాయన్నది ఎవ్వరికి అర్థం కావడం లేదు. అంతేకాకుండా ఆపాఠశాలలో చదువుతున్న దాదాపు250మంది విద్యార్థులకుపైగా షూ లేకుండా పాఠశాలకు వస్తుండటంతో డీఈవో ఎం.సాయిరామ్ సోమవారం మధ్యాహ్నం గమనించి మీరంతా ఎందుకు షూవేసుకురాలేదని విద్యార్థులను అడగగా...తమకు ఇంకా షూఇవ్వలేదని సమాధానం చెప్పడం జరిగింది. దీనిని బట్టి చూస్తే ఆ హెచ్‌ఎం ఎంత నిర్లక్ష్యం విధులు నిర్వరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి మాయం అయిన 323 కెవికె కిట్లు పైన విచారణ చేసి బాధ్యుతలపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**520 కిట్లు మాత్రమే వచ్చాయి : కెఎస్‌ఆర్ హైస్కూల్ హెచ్‌ఎం కిరణ్మయి :** తమ పాఠశాలకు 800లకు పైగా జెవికె కిట్లు కావాలని అధికారులను అడిగితే నేనే స్వయంగా వెళ్ళి అన్ని కిట్లు తీసుకువచ్చాను. కానీ పాఠశాలలో చూస్తే 520 కిట్లు మాత్రమే ఉన్నాయి. మిగిలిన కిట్లు ఎక్కడికి వెళ్ళాయే అర్థం కావడం లేదు.

**ఆ పాఠశాలకు అన్ని కిట్లు ఇచ్చాము : అనంతపురం ఎంఈవో వెంకటస్వామి :** కెఎస్‌ఆర్ హైస్కూల్ హెచ్‌ఎం 800లకు పైగా జెవికె కిట్లు కావాలని అడిగితే అన్ని కిట్లు ఒకే సారి ఇచ్చాము. స్వయంగా హెచ్‌ఎం వచ్చి సంతకం చేసి తీసుకెళ్ళింది. ఇక షూలు కూడా ఏఏ సైజ్ కావాలని చెప్పారో ఆ సైజ్ షూలనే సరఫరా చేశాము.

**విచారణ చేసి చర్యలు తీసుకుంటాము: డీఈవో ఎం.సాయిరామ్ :** కెఎస్‌ఆర్ స్కూల్లో 323 జెవికె కిట్లు మాయం అయినట్లు నా దృష్టికి వచ్చింది. అలాగే 250 మంది విద్యార్థులకు పైగా షూ లేవని తెలిసింది. వీటిపైన విచారణ చేసి బాధ్యుతలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం.

# ప్రజల్లో సంతృప్తిస్థాయి పెంచాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



స్పందన కార్యక్రమంలో అర్జీలుస్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమాల్లో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్క రించాలని, ప్రజల్లో సంతృప్తి స్థాయి పెం చాలని శ్రీసత్య సాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివిధశాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తికలెక్టర్ రేట్‌లోని స్పందన హాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమం నందు జిల్లానలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో వివిధ సమస్య లపై 240 అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్‌ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడినరసయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జగన్న సురక్ష కార్యక్రమాన్ని అధికారులు బాధ్యతాయుతంగా నిర్వహించాలని, సుర్వేసులపై ప్రతి వాలంటీర్ ఇంటి వద్ద 10 నిమిషాల పాటు సమయం కేటాయించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించడంతో పాటు ఇంకా ఏమైనా అర్హత ఉండి పొందలేకపోయిన పథకాలను అడిగి తెలుసుకొని అందుకు సంబంధించిన రికార్డులను సేకరించి వాలంటీర్,గ్రామకార్యదర్శులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు ఎన్ని సర్వీస్ రిక్వెస్ట్‌లు వచ్చాయి? రిజిష్టర్ ఎన్ని చేశారు? మిగిలినవి వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లా అధికారులను మండల ప్రత్యేక అధికారులుగా నియమించామని, ఎప్పటికప్పుడు కార్యక్రమాన్ని పర్యవేక్షించి 100% సర్వీస్ రిక్వెస్ట్‌లు అప్‌లోడ్ జరిగేలా చూడాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి స్టేజ్ కన్వర్షన్ మీద ప్రత్యేక దృష్టి సారించాలని, బేస్మెంట్ నుండి పూర్తి స్థాయి వరకు పురోగతిచాలా తక్కువగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, పిఆర్ ఎస్‌ఇ గోపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిపిఓ విజయ్‌కుమార్, డిఎంహెచ్‌ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్‌ఎస్‌డా.ఎం.టి.నాయక్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డిపిఓ విజయ్‌కుమార్ రెడ్డి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా, సోషల్‌వెల్ఫేర్ శివరంగ ప్రసాద్, బిసి వెల్ఫేర్ డిడి నిర్మలజ్యోతి, సివిల్ సప్లై డిఎం అశ్వర్థనారాయణ, నాయక్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఎస్.చాంద్‌బాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటెండర్ సస్పెన్షన్, ముగ్గురు సెక్యూరిటీ గార్డులు తొలగింపు

- సరైన సమయంలో సమాచారం ఇవ్వనందుకుగాను డీసీఓకు షోకాజ్ నోటీసు
- ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ సెక్రెటరీ పావనమూర్తి
- బాలికపై అత్యాచార ఘటనపై ఉరవకొండ డా॥బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో సుదీర్ఘ విచారణ

**ఉరవకొండ జూన్ 26 ప్రభాతవార్త**

13 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రస్తుతం కురుగుంట సాంఘిక సంక్షేమ గురుకులంలో అటెండర్‌గా పనిచేస్తున్నటువంటి రామాంజినేయులును సస్పెండ్ చేసి, ఆయన సహకరించినట్లు చెబుతున్న ఉరవకొండ డా॥బి.ఆర్.ఆంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఏజెన్సీ కింద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు జానకితోపాటు మహాలక్ష్మి, సౌజన్యలను విధుల నుంచి తొలగించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ సెక్రెటరీ పావనమూర్తి తెలిపారు. సరైన సమయంలో స్పందించి ఘటనపై ఉన్నతాధికారులకు సమాచారం అందజేయనందుకుగాను డీసీఓ మురళీకృష్ణకు షోకాజ్ నోటీసు జారీ చేశామన్నారు. సోమవారం ఉదయం సెక్రెటరీ పావనమూర్తి అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎంఓ) సంజీవరావు, డీసీఓ మురళీకృష్ణతో కలిసి పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డా॥బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపాల్ సునీత, అత్యాచార ఘటన జరిగినట్లు చెబుతున్న సమయంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన భారతి సిబ్బందిను విచారించారు. సాయంత్రం సెక్రెటరీ పావనమూర్తి విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని ఆ తరువాతే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కేంద్రం అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల కోసం తరలించిన బాధిత బాలికతో మాట్లాడి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఘటన జరిగిన సమయంలో ఎవరెవరు విధుల్లో ఉన్నారో హాజరు పట్టికలను పరిశీలించి వివరాలు సేకరిస్తున్నామన్నారు. ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు.



గురుకులంలో విచారణ నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ సెక్రెటరీ పావనమూర్తి తదితరులు

# భవిష్యత్తుకు భరోసా బస్సు యాత్రను విజయవంతం చేయండి

### - టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి


మాట్లాడుతున్న టీడీపీ నేత హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :** తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వైకాపా అరాచక పాలనను ఎండగడుతూచేపట్టిన భవిష్యత్తుకు భరోసా బస్సు యాత్రను లోకల్ నాయకులు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యుడు ఉన్నంహనుమంతరాయ చౌదరి, సీనియర్ నాయకుడు చౌళంమల్లికార్జున, రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి కరణం రామ్మోహన్‌చౌదరి, డాక్టర్ ఉన్నం మారుతిచౌదరి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం (ఎన్టీఆర్ భవన్)లో బస్సు యాత్ర విజయవంతంచేయడంపై టీడీపీ స్థానిక సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి మాట్లాడుతూ.. రేపటి రోజు ఉదయం 9 గంటలకు కుందుర్పి మండలం శృగలపల్లి గ్రామం నుంచి ప్రారంభమయ్యే భవిష్యత్తుకు భరోసా బస్సు యాత్రను విజయవంతం చేఆలని అందుకు ప్రతి గ్రామం నుంచి స్థానిక నాయకులు మన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా గ్రామస్థాయిలో నాయకులు చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జి శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మినారాయణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్, కళ్యాణదుర్గం మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేష్, కంబదూరు మండల పార్టీ అధ్యక్షులు శివన్న, మాజీ కురుబకార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, మాజీ జడ్పిటిసిలు మల్లికార్జున, వెంకటేషులు, కల్లాపురప్ప, మాజీ మండల పార్టీ అధ్యక్షులు దండా వెంకటేషులు, విరుపాక్షిరెడ్డి, పాలబండ్ల తిప్పారెడ్డి, మాజీ ఎంపిపి రాయల శ్రీనివాసులు, మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులురెడ్డి, మాజీసర్పంచులు గాజులశ్రీనివాసులు, దండు సత్యనారాయణ, గోవిందరెడ్డి, ఈరన్న, చిక్కన్న, సాలంకేష్, మాలకొండ్ల వెంకటేషులు, సర్పంచులు సందీప్ మల్లిపల్లి నారాయణ, ధనుంజయస్వామి, సుభాన్, లింగన్న, తాహీర్, రామ్మూర్తి నాయుడు, గుద్దిళ్లహరి, గొర్ల గోవిందరాజులు, మాజీ ఎంపిటిసిలు హనుమప్ప, ఓబులేసు, రామాంజినేయులు, వెంకటేషులు, ఆనంద్, రాళ్లనంతపురం నాగరాజు, మాజీ కౌన్సిలర్లు కృష్ణమోహన్, గొరక నారాయణ, జీపి నారాయణ, ఉటంకి రామాంజినేయులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులు గ్యారెంటీ కార్యక్రమంను విజయవంతరం చేయండి

### -కన్వినర్ శ్రీరాములు



కన్వినర్ శ్రీరాములు

**బ్రహ్మసముద్రం జూన్ 26 ప్రభాతవార్త, :** భకిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంను విజయవంతం చేయండి తెదేపా మండల కన్వినర్ శ్రీరాములు అన్నారు కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు అధ్యక్షతన 27 తేదీన మంగళవారం మధ్యహ్నం కళ్యాణదుర్గం టీ సర్కిల్‌లో జరుగు భవిష్యత్తుకు గ్యారెంటీ మెదటి మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు

## మాదక ద్రవ్యాలవల్ల జీవితాలు నాశనం చేసుకోకండి-యస్ఐ పరశురాముడు


కార్యక్రమంలో పాల్గొన్న యస్ఐ,విధ్యార్థులు

**బ్రహ్మసముద్రం జూన్ 26 ప్రభాతవార్త, :** మాదక ద్రవ్యాల సేవనం ద్వారా జీవితాలు నాశనంచేసుకోకండని యస్ఐ పరశురాముడు అన్నారు.మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విధ్యార్తులతో కలిసి మాదకద్రవ్యాల బ్యానర్‌తో ర్యాలీ నిర్వహించిన అనంతరం మండల సర్కిల్‌లో విధ్యార్థులతో మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాల సేవనం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన తహాశీల్దార్ బాలకిషన్


జగనన్న సురక్ష కార్యక్రమం దృశ్యం

**బ్రహ్మనముద్రం జూన్ 26 ప్రభాతవార్త, :** మండలంలోని వేపులపర్తి పంఛాయితీలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు వాలెంటీర్ల పనితీరును తహాశీల్దార్ బాలకిషన్ పరిశీలించారు ప్రతిఒక్కరూ ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు అవసరమైన సర్టిఫికేట్‌లను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు.సచివాలయ సిబ్బంది గృహసారధులు వాలెంటీర్లు వారిపరిధిలోని ఇంటిని వారికి అవసరమైన సంక్షేమఫలాలు అందించాలని తెలిపారు

## గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొని వ్యక్తి మృతి


మృతి చెందిన వ్యక్తి

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :** మండలంలోని పాతచెరువు గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. చాపిరి గ్రామానికి చెందిన నరసింహా ద్విచక్ర వాహనంలో వెల్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

**కళ్యాణదుర్గం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :** మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి, ఆరోగ్యంగా ఉండండి అదే మనందరి ముద్దు అని వక్తలు పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సభలో, రనాష్ట్ర ఉత్తమ సామాజికసేవా అవార్డుగ్రహీత చల్లాకిషోర్‌చౌదరి సోమవారం మాదకద్రవ్యాలు వాడకం, హిరా, గుట్కా, విమల్, కొకైన్, సిగరేట్, బీడి, చుట్ట లాంటి వాటికి దూరంగా ఉండాలని చాలా మంది యువకులు, ఆకర్షితులై క్యాన్సర్ భారిన పడిన వారు మరణించిన వారు ఎందరో ఉన్నారని కనుక వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంను పాత బస్ స్టాండ్‌లో తప్పాల్ బాబా ఏర్పాటు చేసిన అవగాహనలో చల్లా కిషోర్ చౌదరి ప్రసంగించాడు. కార్యక్రమంలోజర్నలిస్టు లింగ ప్రసాద్, వినియోగదారుల సంఘ సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ హరి, రోజ్లీ రాజేష్, పూసల మారుతీ, ఓబుళరాజు, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మారకద్రవ్యాలను వాడోద్దు


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**రాయదుర్గం, జూన్ 26, ప్రభాతవార్త:** మారకద్రవ్యాలను వాడోద్దని సెబ్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మన్న ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో సోమవారం అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యువతకు అవగాహన కల్పించారు. కేటీఎస్ రాయల్ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,మోడల్ స్కూల్,ప్రభుత్వ గర్ల్స్ జూనియర్ కళాశాల,వెంకటేశ్వర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో మాదకద్రవ్యాలు వినియోగించడం వలన దుష్పలితాలను వివరిస్తూ అవగాహన కల్పించారు.సుమారు 600 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు.అర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి వినాయక సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి ఎట్టి పరిస్థితుల్లోనూ మారకద్రవ్యాలను వాడబోమని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో హరికృష్ణ వైద్య ఆరోగ్య సిబ్బంది మాస్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల మత్తులో పడవద్దు


ర్యాలీ నిర్వహిస్తున్న సెబ్ అధికారులు

**హిందూపురం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :** జీవితాలను నాశనం చేసే మాదకద్రవ్యాల మత్తులో యువత పడకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలని సెబ్ ఇన్‌చార్జ్ సిఐ స్వర్ణలత అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం సెబ్ పోలీసులు, ఒకటవ పట్టణ పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు, ఎస్‌డిజిఎస్, నారాయణ, సువర్ణభారతి విద్యార్థులతో కలిసి పట్టణంలోని ఎన్‌టిఆర్ కూడలి నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సెబ్ సిఐ స్వర్ణలత మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారినపడి జీవితాలను నాశనం చేసుకున్న వారిని చూసి యువత గుణపాఠం నేర్చుకోవాలని సూచించారు. వత్తిడిలో వున్న వారు మాదకద్రవ్యాలకు అలవాటు పడే అవకాశం వుందని కావునా వారిని ప్రత్యామ్నాయమార్గాలవైపు మళ్లించే ప్రయత్నం చేయాలని డ్రగ్స్ తదితర మత్తుపదార్థులను అక్రమ రవాణా చేసే వ్యక్తులు చట్టపరంగా శిక్షింపబడతారన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్‌డిజిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్రకుమార్, రాజన్న, సెబ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి స్పందనకు 91 అర్జీలు


సబ్ కలెక్టర్‌కు సమస్యలు విన్నవిన్నవిస్తున్న ఆసిఫ్

**హిందూపురం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :** సోమవారం హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన డివిజన్ స్థాయి స్పందనకు 91 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డివిజన్ స్థాయి స్పందన కార్య క్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హిందూపురం మున్సిపాలిటీ 30వవార్డు కౌన్సిలర్ ఆసిఫుల్లా కార్పోరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. పట్టణంలోని పలు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఫీజుల బోర్డులు ప్రదర్శించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. పలు పాఠశాలల్లో ప్లేగ్రౌండ్, పార్కింగ్ స్థలాలుకూడా లేవని ఇదేవిషయంపై తానుపలుమార్లు మండల విద్యాశాఖాధికారికి తెలిపానన్నారు. దీనిపై సబ్ కలెక్టర్ స్పందిస్తూ అక్కడే వున్న మండల విద్యాధికారిగంగప్పను పాఠశాలలను పరిశీలించి విచారణజరపాలని ఆదేశించారు. అదేవిధంగా హిందూపురం మున్సిపాలిటీపరిధిలోని 14వవార్డు పోచనపల్లి పెన్నానది బ్రిడ్జి గత ఏడాది కురిసిన వర్షాలకు కూలిపోయిందని దాని స్థానంలో తాత్కాలికంగా ఐరన్‌బ్రిడ్జి ఏర్పాటుచేశారని, ఐరన్‌బ్రిడ్జిపై పెద్దవాహనలు వచ్చేందుకు వీలులేదని కావునా నూతనబ్రిడ్జిని నిర్మించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, తదితరులు సబ్‌కలెక్టర్‌కు స్పందనవినతులు అందచేశారు.ఈకార్యక్రమంలో హిందూపురం మున్సిపల్‌కమీషనర్ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్‌హసీనాసుల్తానా,డివిజన్‌స్థాయివివిధశాఖలఅధికారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే గుర్తింపు ఉంటుంది : ఎంఈఓ


బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు సన్మానిస్తున్న దృశ్యం

**మడకశిర టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :** ఏ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చిత్తశుద్దితో పనిచేసినప్పుడే ఆ ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని ఎంఈఓ భాస్కర్ తెలిపారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో బదిలీ అయిన ప్రధానోపాధ్యాయురాలు జ్యోత్మియి పరిగి మండలం ధనాపురంకు బదిలీ అయ్యారు. అదే విధంగా ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి, మధుడికి, లైదియారాణి, మరుట్లకు సరస్వతి, కణేకల్‌కు లావణ్య మావుటూరు, రమాదేవి, ఉమామహేశ్వరి వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన నేపథ్యంలో వీరికి సన్మాన కార్యక్రమాన్ని ఆ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఇక్కడ పని చేసిన ఉపాధ్యాయురాలు ఎంతో చిత్తశుద్ధితో పనిచేయడంతో మంచి ఫలితాలు రాబట్టారని ప్రశంసించారు. విద్యతోపాటు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించడం కోసం సైన్స్ విజ్ఞాన సదస్సు, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఎంఈఓ2 నరసింహమూర్తి, పాఠశాల కమిటీ సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయ చరిత్ర అద్భుతం

### -ఏపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు


లేపాక్షి ఆలయంలో గిడుగు రుద్రరాజు, తదితరులు



**లేపాక్షి జూన్ 26 ప్రభాతవార్త :** లేపాక్షి ఆలయ చరిత్ర, శిల్పకళ అద్భుతంగా వుందని ఏపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి దుర్గా వీరభద్రస్వామి ఆలయాన్ని సోమవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయంలోని చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అర్థాంతరంగా ఆగిపోయిన కళ్యాణమండపం, సీతమ్మపాదం, అంతరిక్ష స్తంభం, ఆలయంలోని శిల్పాలు, చిత్రాలు తదితర చరిత్రను ఆలయ గైడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గా వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లేపాక్షి జెఎసి సభ్యులు ఆలయ అతిథిమర్యాదలతో ఆయనను సన్మానించి మెమొంటో అందచేశారు. ఆయన వెంట ఏఐసిసి కార్యదర్శి మయప్పన్, ఏపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగాగౌతమ్, కో ఆర్డినేషన్ సభ్యులు శ్రీరామమూర్తి, జిల్లా అధ్యక్షులు సుధాకర్, కెటి శ్రీధర్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు సాకే శంకర్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నాగమధుయాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు, కోటా సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రామాంజి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షిలో సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. పోలీసుల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేపాక్షి ప్రధాన రహదారి గుండా నంది విగ్రహం, రాజవీధి, బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పొగాకు, మాదకకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లేపాక్షి ఎఎస్ఐ సర్ఫుద్దిన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల క్యాన్సర్ సోకే ప్రమాదం వుందని అంతేకాకుండా మరణాలు సంభవించే ప్రమాదం కూడా వుందన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి పోలీసులు చెన్నకేశవులు, షెక్షావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రజలకు ఏమి చేశాడో చెప్పాలి


వార్డులో పర్యటిస్తున్న ఎంఎల్‌సి

**హిందూపురం టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :** గతంలో ముఖ్యమంత్రిగా వున్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏమి చేశాడో చెప్పాలని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ ప్రశ్నించారు. గడప గడపకు మన ప్రభుత్వం రెండవ విడతలో భాగంగా సోమవారం హిందూపురం 18వవార్డు ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నుంచి యువత దూరంగా ఉండండి


మాదక ద్రవ్యాలపై యువతకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ సిబ్బంది

**మడకశిర టౌన్, జూన్ 26 ప్రభాత వార్త :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని మడకశిర పోలీస్ అండ్ సెబ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని జూనియర్ కళాశాల నుంచి అంబేద్కర్‌సర్కిల్ వరకు భారీ ఎ త్తున ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఉన్నత శాఖ అధికారుల ఆదేశాల మేరకు మడకశిర సిఐ సురేష్‌బాబు, సెబ్, సీఐ భార్గవ్‌రెడ్డి పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం స్థానిక రాజీవ్ గాంధీ సర్కిల్‌లో మానవ హారంగా ఏర్పడి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ సీఐ సురేష్‌బాబు, సెబ్ సిఐ భార్గవ్‌రెడ్డిలు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సిఐ సురేష్‌బాబు, సెబ్ సిఐ భార్గవ్‌రెడ్డిలు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలోని యువతీ, యువకులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మాదక ద్రవ్యాలను నుంచి దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలను వాడటం వల్ల ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవడంతోపాటు ఆరోగ్య పరంగా, మానసికంగా ఆరోగ్యాన్ని దెబ్బతీసే అవకాశముందన్నారు. మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దు. వీటికి ఎవరైనా అలవాటు పడి ఉంటే డీ అడిక్షన్ సెంటర్ వద్దకు తీసుకురండి. పూర్వపు జీవితం పొందేలా అక్కడి కౌన్సిలర్లు తీసుకొస్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఇషాక్ భాష, సెబ్ ఎస్సై, ఏఎస్ఐ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఎన్‌సిసి సంస్థ, వివిధ కళాశాలల విద్యార్థులు, ఫోర్ట్ సంస్థలు, యువత, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య

**గోరంట్ల,జూన్ 26,ప్రభాతవార్త:** మహిళ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో చోటు చేసుకుంది.బంధువులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని గౌనువారి పల్లి పంచాయతీ కమ్మలవాడ్లపల్లికి చెందిన వడ్డి ఆనంద్ భార్య రేణుక(28) పట్టణంలోని రామకృష్ణ థియేటర్ వీధిలో అద్దేకు ఉంటున్న ఇంటిలో సోమవారం ఎవరు లేని సమయంలో చున్నీతో ఇనుప పైపుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలికి ఒక కూతురు (10) ఉందని తెలిపారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుబ్బరాయుడు తెలిపారు.


ఉరి వేసుకున్న మహిళ

# అక్రమ మద్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

### - అక్రమ మద్యం రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం - సిఐ సుబ్బరాయుడు


అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 26, ప్రభాతవార్త:** కర్ణాటక మద్యాన్ని అక్రమంగ తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, తరలిస్తున్న మద్యాన్ని,రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోని కోర్టుకు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. వివరాల మేరకు మండల పరధిలోని చింతమాను పల్లి గ్రామ శివార్లలో ఉదయం కమ్మవారి పల్లి పంచాయతీ చోందురు వాండ్లపల్లి గ్రామానికి చెందిన వడ్డి చిన్న వెంకటప్ప కుమారుడు వడ్డి శ్రీరాములు(47) ద్విచక్ర వాహనంలో హై వాట్స్ విస్కీ పాకెట్స్ (90 ఎంఎల్) 96 ప్యాకెట్లు తరలిస్తుండాగా అతనిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు.అదేవిధంగా సోమవారం ఉదయం వాహనాలు తనాఖీ నిర్వహిస్తుండగా గంగంపల్లి గ్రామానికి చెందిన చిన్న క్రిష్టప్ప కుమారుడు శ్రీనివాసులు(40) మరియు ఎగువ గంగంపల్లి గ్రామానికి చెందిన సబి రసూల్ (52)అను ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనాలలో 192 హాయ్ ఆటస్ చెర్రి విస్కీ (90 ఎంఎల్) మద్యం ప్యాకెట్లను తరలిస్తుండగా వారివురిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి వారి వద్ద నున్న మద్యాన్ని,ద్విచక్ర వాహానాలను స్వాదీనం చేసుకోని కోర్టుకు హాజరు పరచడం జరిగింది.మండలంలో ఎవరైనా అక్రమంగా మద్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ సుబ్బరాయుడు తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే జగనన్న సురక్ష


జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యం

**కంబదూరు, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని వైకాపా నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు కంబదూరు మండల కేంద్రంలోని చెక్ పోస్టు కాలనీలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందని కొంత మంది లబ్ధిదారులకు జగనన్న సురక్ష క్యాలెండర్ కార్డులను పంపిణి చేశారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని తీసుకురావడం ఎంతో సుభపరిణామం అని అన్నారు.దీనివలన అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవిందు,సయివాలయ మండల కన్వీనర్ గంగాధర,రైతు ప్రధాన కార్యదర్శి నీలి శంకరప్ప,సర్పంచ్‌లు అమర్‌నాథ్,చంద్రశేఖర్,రాజుగోపాల్,సచివాలయ కన్వీనర్ రామస్వామి,ఎంపిటిసి మల్లేష్,మైనార్టీ నాయకులు అలి, మల్లికార్జున,హనుమంతరాయుడు,రవి,చెన్నకేశవులు,ఎంపిడిఓ సుధాకర్ రాజు,సెక్రెటరీలు అనురాధ,రాఘవేద్ర,వీఆర్వో అజిత్,వెల్ఫేర్ అసిస్టెంట్ శివలింగప్ప,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీ


ర్యాలీ నిర్వమిస్తున్న దృశ్యం

**కంబదూరు, జూన్ 26, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కంబదూరు మండల కేంద్రంలోని ప్రధాన కూడల్లో విద్యార్థులతో కలసి మండల అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాదకద్రావ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను గూర్చి వివరించారు.యువత మత్తు పదార్థాలు వాడటం వలన తలెత్తే ఆనారోగ్య సమస్యలు గూర్చి ఈ ర్యాలీలో వివాదాలు చేస్తూ తెలియజేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం,చట్టపరమైన చర్యలు,వాటికి సంబందించిన శిక్షలు తదితర అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు.ఈ ర్యాలీలో తహశీల్దార్ నాయక్ అహ్మద్, సెబ్ సీఐ మోహద్దీన్ భాషా,ఎస్ఐ రాజేష్,జునియర్ కాలెజ్ ప్రిన్సిపల్ చిక్క బోమ్మప్ప,జిల్లా పరిషత్ పిడి లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్లలో రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి శూన్యం

### - మాజీ మంత్రి పరిటాల సునీత


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**కనగానపల్లి, జూన్ 26 ప్రభాతవార్త :** రాప్తాడు నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలుగా అభివృదిద్ధి శూన్యమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. మండలంలో సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ భరోసా బస్సు యాత్ర జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీమంత్రి పరిటాల సునీత కలిసి రాంపురం, కనగానపల్లి, తగరకుంట, నర్సంపల్లి, సోమరవాండ్లపల్లి మీదుగా బస్సు యాత్ర సాగింది. యాత్రలో భాగంగా కనగానపల్లి, తగరకుంటలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి పరిటాలసునీత, అనంతపురం ఉమ్మడి జిల్లాల టీడీపీ అధ్యక్షులు బికె.పార్థసారధి, కాల్వ శ్రీనివాసులు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ముఖ్య అతిథులుగాపాల్గొన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఎక్కడా అభివృద్ధి జరగలేదని అలాగే నియోజకవర్గంలో మూడు రిజర్వాయర్ల శంకుస్థాపన చేసినప్పటికీ శంకుస్థాపనకు మాత్రమే పరిమితయ్యాయి. ఎక్కడ పనులు చేపట్టలేదని అన్నారు. బస్సు యాత్రలో భాగంగా భవిష్యత్తుగ్యారెంటీ మినీ మేనిఫెస్టో కరపత్రాలు ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, టీడీపీ నాయకులు బిల్లే నారాయణస్వామి, రాజాకృష్ణ, మాధవరాజు, నరసంపల్లి ఆది, భానుకోట యువరాజ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి డిక్షనరీలు అందజేసిన ఎంపి

**అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్ర గ్రంథాలయానికి అనంతపురం ఎంపి తలారి రంగయ్య డిక్షనరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం ఉమామోహన్‌రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, కార్యదర్శి మతి పి.రమ, అధికారులు ప్రజా ప్రతనిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

03ATP26_03ATP26.qxd 26-06-2023 PM 11:11 Page 1



## తానా కథాకేళి పోటీల విజేతలు
### - జులై 7న ఫిలడెల్ఫియాలో బహుమతులు ప్రధానం

అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త బ్యూరో

ఉత్తమ అమెరికా తెలుగు సంఘం (తానా) మహాసభల సందర్భంగా నిర్వహించిన కథాకేళి పోటీలలో విజేతలను ఎంపిక చేశారు. న్యాయనిర్ణేతల బృందంలో (జ్యూరీ) ప్రముఖ రచయిత్రి, సామాజిక కార్యకర్తల, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ చైర్‌పర్సన్, భారత ప్రభుత్వ రాజ్య మహిళా సమ్మాన్ అవార్డు గ్రహీత నల్లాని రాజేశ్వరి ఉన్నారు. బాల్యం విభాగంలో ప్రథమ బహుమతి కుందన నైషధం(హెర్న్ డాన్; వర్జీనియా), ద్వితీయ బహుమతి సహస్ర దొడ్డపనేని (కొలబస్, ఓహియో), తృతీయ బహుమతి ఆశిత ముప్పలనేని (పార్కర్, కొలరాడో)లను జ్యూరీ ఎంపిక చేసింది. ప్రోత్సాహక బహుమ తులను శ్రీనిధి యలవర్తి, ఉదయ్ ఉమరవెళ్ల, కృష్ణ తనవ్ వెల్లడి, ఆశా బురాడ, కీర్తన్ పర్వతనేనిలు ఎంపికయ్యారు. అలాగే 30 నుంచి 50 ఏళ్లలో వు విభాగంలో శ్రీదివ్య, కిరణ్మయి వారణాసి, అనురాధ, రాధిక కనుమర్ల, శ్రీనాథ్ గంగిశెట్టిలు విజేతలుగా నిలిచారు. పెద్దల విభాగంలో 50 ఏళ్లు దాటిన వారిని ఐదు మందిని కూడా ఎంపిక చేశారు. తానా, తెలుగు పరివ్యాప్తి కమిటీ ఆధ్వర్యంలో జూన్ 24, 25 తేదీల్లో జూమ్ ద్వారా ఆన్‌లైన్ పోటీలు నిర్వహించారు. భారత కాలమానం ప్రకారం సోమవారం తెల్లవారు జామున 3:00 గంటలకు ఈ పోటీలు ముగిశాయని సమన్వయకర్త వీర్నపు చినసత్యం తెలిపారు. అమెరికాలో నివసిస్తున్న ప్రవాసులకు బాల్య, కౌమార, యవ్వన, వయో వర్గాలుగా కథ చెప్పే పోటీలు నిర్వహించామన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా), తెలుగు భాష, సాహిత్యం, పరివ్యాప్తి కోసం చేస్తున్న కృషి అనిర్వచ నీయమన్నారు. అమెరికాలో నివ సిస్తున్న పిల్లలు, పెద్దలకు తెలుగు భాషపై మక్కువ, పటిష్టత, అభిరుచి పెంచడం తోపాటు, పిల్లలకు భావ ప్రకటన పెంపుదల కోసం తానా–తెలుగు పరి వ్యాప్తి కమిటీ ఆధ్వర్యంలో కథాకేళి కథలు చెప్పే పోటీలు ఏర్పాటు చేశామన్నారు. కథలు చెప్పడం మన ప్రాచీన సంస్కృతి అని, కథాకేళి పోటీలకు నమూనాగా 100 చిట్టి నీతి కథలను అందరూ సులువుగాచదివి, పోటీకి సిద్ధమవ్వడానికి ఓ పుస్తక రూపంలో పొందుపరిచి ఇచ్చామన్నారు. ఈ పోటీల్లో, ఉత్తర అమెరి కాలో నివశిస్తున్న వారు పాల్గొన్నా రని చెప్పారు. తల్లిదండ్రులతోపాటు, పిల్లలను ప్రోత్సహించి భాగస్వాములు చేయడం ఆనందకరమ న్నారు. తానా 23వ మహాసభల సందర్భంగా జులై 7, 8, 9 తేదీల్లో ఫిలడెల్ఫియాలో జరిగే మహాసభల్లో ప్రముఖుల చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. తానా అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, పూర్వ అధ్యక్షులు, ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహకులు తోటకూర ప్రసాద్, తెలుగు పరివ్యాప్తి కమి టీ సమన్వయ కర్త వీరన్నపు చినసత్యం, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పలువురు వక్తలు

## మా అమ్మ ప్రాణంపోయినా వేధింపులు ఆగలేదు
### - కేసు నమోదు చేసిన అరెస్టు చేయలేదు.. సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త

వీధి గొడవల్లో చిన పాటి సమస్యకు మా అమ్మ ప్రాణం తీసుకుందని దీనికి కారణమైన వారిని పోలీసులు అరెస్టు చేయకపోవడం అన్యాయమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జేఏసీ ఆధ్వర్యంలో బాధితు లతో కలిసి న్యాయం, రక్షణ కల్పించాలని అదనపు ఎస్పీ రామకృష్ణకి వినతిపత్రం అందజేశారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. శింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన మాల లక్ష్మీదేవి ఆత్మహత్య చేసుకోవడానికి కారణంచిన్నపాటి సమస్యని ఎప్పటికప్పుడు పోలీసులు చర్యలు తీసుకుని ఉంటే దారుణం జరిగేది కాదన్నారు. ఇంటి ముందు నీళ్లు పోస్తూ మాపైనే దౌర్జన్యం చేస్తున్నారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే పోలీసులు కూడా వారికే మద్దతుగా నిలిచి బాధితుల కేసు పట్టించుకోలేదన్నారు. పైగా మృతురాలు చిన్న కుమారుడు రాజేష్‌ను ఎస్ఐ కొట్టాడని అందుకు పోలీసులు అవమాన పరిచారని రాజేష్ విష ద్రావకం త్రాగి చనిపోవడానికి ప్రయత్నం చేశాడని వాపోయారు. పోలీసులు ఇరువైపులా విచారణ జరిపి పరి ష్కరించకపోయారు. ఒకే సామాజిక వర్గంలోని చిన్న తగాదాను అగాధంగా రాజకీయ నాయకులు మార్చారని వాపోయారు. ఎమ్మెల్యే అండదండలతో మండల ఇన్‌చార్జ్ శ్రీరామిరెడ్డి కుల చిచ్చు రాజేసి పబ్బం గడుపుకు ంటున్నారు. లక్ష్మీదేవి ఆత్మహత్యకు కారకులపై కేసు నమోదు చేసి వారిని ఇంత వరకు అరెస్టు చేయ లేదని కొంతమందిని కేసులో నుంచి తొలగించాలని పావులు కదుపు తున్నారు. దీనికి ఆలూరు సాంబ శివారెడ్డి సహకారం ఉందన్నారు. ఎస్ఐ, సిఐలు పూర్తిగా నాయకు ల కనుసన్నల్లో పని చేయడం సరికాద న్నారు. కార్యక్రమంలో కావేటి ఉమా మహేశ్వరి, శింగంపల్లి కేశవ, రేకులకు ంట రామాంజినేయులు, రామ కృష్ణ, చెన్నకేశవ, నాగేంద్ర, బాధితులు రాజేష్, వంశీ, రామాంజినేయులు, నరేష్, నాయకులు రేకులకుంట రామాంజినేయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాకే హరి

## దళిత మహాజనులపై జరుగుతున్న దాడులు ఆపాలని ఒక్కరోజు నిరాహార దీక్ష

అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త

విహెచ్‌పిఎస్, ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కూడేరు మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలోని డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో దళిత మహాజనులపై జరుగుతున్న దాడులను ఆపాలని ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు దాదాపుగా నాలుగు సంవత్సరాలలోదళిత గిరిజనులు వికలాంగులు మహిళలు బడుగు బలహీన వర్గాల ప్రజలపై దాడులు అత్యాచారాలు హత్యలు బెదిరింపులు ఎక్కువయ్యాయని వీటిని అరికట్టే విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం చర్యలు చేపట్టకపోగా దౌర్జన్య పరులు మరింత రెచ్చిపోయి దళిత మహాజనులపైనే వారి ప్రతాపం చూపుతున్నారన్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించి ఉంటే బాపట్ల జిల్లా రాబోలు గ్రామంలో అమర్‌నాథ్‌గౌడ్ అనే బలహీన వర్గాలకు సంబంధించిన యువకుడు అలిఅయ్యేవాడు కాదని అనంతపురం జిల్లా శింగనమల మండలంలో తరిమెల గ్రామానికి చెందిన దళిత యువకుడు విషం తాగి ఆత్మహత్య చేసుకునేవాడు కాదని ఉరవకొండ నియోజకవర్గంలో రాయంపల్లిలో ఒక వికలాంగురాలు నీ ప్రేమ పేరుతో మోసంచసి అమ్మాయిని చాలా ఇబ్బందులకు గురి చేశాడని, రాకెట్లలో దళితులపై దాడి జరిగి ఒదని కూడేరు మండలం కమ్మూరు, ఉదిరిపికొండ, కొనకొండ్లలో తదితర గ్రామాలలో దళితులపై బెదిరింపులు దాడులు జరిగేవి కాదని, నార్పల మండలం లో దళిత యువతి హత్యకు గురయ్యే దికాదని, ఏకంగా ఒక యూనివర్సిటీలో గిరిజన విద్యార్థిని కుల వ్యవక్షతతో వేధింపులతో మృతి చెందేది కాదని, గుంటూరు జిల్లా తాడేపల్లి సీఎం ఇంటికి అతి సమీపంలో ఆకతాయిల చేతిలో ఒక విక లాంగురాలు హత్యకు గురయ్యేది కాదని, శ్రీకాకుళం జిల్లాలో నంది గ్రామ కమిటీ ఆగ్రహంలో పని చేస్తున్న సచివాలయంలో ఒక ఉద్యోగిపై దాడి చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో దాడులు హత్యలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు ఇలాగే కొనసాగితే దీక్షలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తామని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ప్రభు త్వాన్ని హెచ్చరించారు. నిరాహార దీక్షలో ఎమ్మార్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాలీశ్వరయ్య, ఉపాధ్యక్షులు ఆంజినేయులు, విహెచ్‌పి ఎస్ మండల అధ్యక్షులు చోళసముద్రం శ్రీరాములు, మండల ఉపాధ్యక్షులు రామాంజినేయులు, మండల నాయకులు సిద్దప్ప, జగన్నాథ్, అశోక్, వెంకటరాముడు, మండల ప్రధాన కార్యదర్శి చిరు, మారెన్న, విహెచ్‌పిఎస్ వెంకటేష్, తిప్ప న్న, సంగప్ప, కలా మండలి అధ్యక్షులు పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.



ఒక్కరోజు నిరాహార దీక్ష విరమిస్తున్న దృశ్యం

## డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం

అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట బైపాస్‌లో గల బాలాజీ ఫార్మసీ కళాశాలలో అంతర్జా తీయ మాదక ద్రవ్యాల దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా యువత నిషేధిత మత్తు పదార్థాలకు దూర ంగా ఉండాలని మాదకద్రవ్యాల మత్తులో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చదువుకోవాల్సిన వయస్సులో మత్తుకు అలవాటుపడి క్రమేపి దానికి బానిసలై నేరాలకు అలవాటు పడుతూన్నరన్నారు. డ్రగ్స్ వాడినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఆర్.రవిచంద్ర, ఎన్‌ఫోర్స్‌మెంట్ సబ్‌ఇన్స్‌పెక్టర్ మునిస్వామి తెలియజేశారు. ఈసందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.శ్రీదర్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలను కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంను నిర్వహించి నందుకు కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి.వెంకటనారాయణ, ఇతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమమును విజయవంతం చేశారు.



డ్రగ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలి
### - ఎస్ఎఫ్ఐ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలని అనంతపురం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, అధ్యక్షులు శివ, రాష్ట్ర కమిటీ సభ్యులు వైటిసి రమేష్‌లు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసి స్తున్నారు. పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఇవ్వలేమని విద్యాశాఖ మంత్రి ప్రకటన చేయడం దౌర్భాగ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరిమెల గిరి, సిద్దు, సూర్యప్రకాష్, వరుణ్, వెంకీ, వర్దన్; శివ, రాజేష్, రజిత, సూర్య, శశి తదితర విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

## అర్హతే ప్రామాణికంగా సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్
### - వైసీపీ నాయకులు ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి

శింగనమల, జూన్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైకాపా నాయకులు ముచ్చుకోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసుకుందామని, ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లిప్రభుత్వ పథ కాల అమలు తీరును తెలుసుకునేందుకే జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అర్హులై న పేదలకు సంక్షేమ పతకాలు అందకుండా చూశారని, కానీ నేడు జగనన్న ప్రభుత్వం అర్హులను వెతికి మరీ వారికి లబ్ది చేకూర్చేందుకు చూస్తోందన్నారు. పారదర్శకత అంటే ఇదేనని ఆయన పేర్కొన్నారు.



శ్రీకాంత్‌రెడ్డి

## ఖరీఫ్ పంటల భీమాను వెంటనే ప్రకటించండి

శింగనమల, జూన్ 26 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా 2022 ఖరీఫ్‌లో పంట సాగు చేసిన రైతులందరికీ వెంటనే పంటల భీమాను ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారుకు వ్యవసాయ కార్యాలయంలో ఎఈఓ అక్కమ్మకు, సచివాలయంలో పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2022లో అతివృష్టి, అనావృష్టి వల్ల అన్ని పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఇన్సురెన్స్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ మెంబర్ సుంకన్న, కొండారెడ్డి, ఆంజినేయులు, సూరి, శ్రీనివాసులు, లక్ష్మి నారాయణరెడ్డి, సుంకన్న, ఓబులేసు, బాలరాజు, రామాంజినేయులు, శంకర, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## నిరుద్యోగులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి

అనంతపురం కల్చరల్, జూన్ 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో 2 లక్షల 30వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటి భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయకపోతే ఉద్యమం తప్పదని బిసి రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు సాకే నరేష్ హెచ్చరించారు. సోమవారం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. జాబు కావాలంటే జగనన్న రావాలి అని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో కేవలం సచివాలయం ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసి ఎపిపిఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం నిరుద్యోగ జీవితాలతో చెలగాటం ఆడుతూన్నడు అని తెలిపారు. ప్రతి జనవరికి ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేసి గ్రూప్1, 2, 3, 4 డియస్సీ ఉద్యోగాలతోపాటు మిగిలిన ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలచేయకపోవడం వల్ల సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో మగ్గుతూ మానసికంగా ఒత్తిడికి గురై అనేక మంది ఆత్మహత్యలు చేసుకు టున్నారన్నారు. వయస్సు మీద పడి ఉపాధి లేక, పెళ్లిళ్లు కాక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఖా ళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగలు భర్తీ చేయాలని లేకుంటే నిరుద్యోగ ఆగ్రహానికి లోను కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసివిఎఫ్ రా ష్ట్ర కార్యదర్శి నారాయణస్వామి, ప్రచార కార్యదర్శి ఆవులప్రసాద్, కర్తన పర్తి నరేష్, శ్రీనివాసులు, మనోజ్, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సాకే నరేష్

## బక్రీదు పండుగకు ఏర్పాట్లు పూర్తి
### - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త

పవిత్ర బక్రీదు పండుగను పురస్కరించుకుని నగరంలోని ఈద్గామైదానంలో ఏర్పాట్లు పూర్తి అయ్యాయని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. బక్రీదు పర్వదినం సందర్భంగా నగర మేయర్ మహ్మద్ వసీం, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్, అహమ ్మద్, వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, జిల్లా వక్‌బోర్డు చైర్మన్‌రిజ్వాన్‌లతో కలిసి నగరంఒలని హౌసింగ్ బోర్డు ఈద్గామైదానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఈద్గా మైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈద్గా మైదానంలో పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సౌకర్యం కల్పన, నమాజ్‌కు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు రహంతుల్లా, ఇషాక్, బాబాఫక్రుద్దీన్, కోఆప్షన్ సభ్యులు శంషుద్దీన్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్‌పీరా, వక్‌బోర్డు ఈఓ మహ్మద్ హుస్సేన్, ఎంహెచ్ఓ గంగాధర్‌రెడ్డి, నాయకులు షేక్ జావిద్, ఏ1 రఫి, రవి, మూహబ్, మహ్మద్ బాషా తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మేయర్ వసీం

## బస్సు యాత్రలో పాల్గొన్న అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ నాయకులు





బస్సుయాత్రకు హాజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

అనంతపురం అర్బన్, జూన్ 26 ప్రభాతవార్త

నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం ఉమ్మడి జిల్లాలలో గత 23వ తేదిన కదిరిలో ప్రారంభమైన బస్సు యాత్ర నేటికి మూడు రోజులు పూర్తి అయినది. ప్రతిచోట ప్రజలు నాయకుల బస్సు యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని అనంతపురం అర్బన్ టిడిపి నాయకులు పేర్కొన్నారు. అందులో భాగంగా సోమవారం అనంతపురం నియోజ కవర్గ ఇన్‌చార్జ్ ప్రభాకర్ చౌదరి సూచనల మేరకు రాప్తాడు నియోజకవర్గంలో సోమవారం జరుగుతున్న బస్సు యాత్రలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, జిల్లా అధికార ప్రతనిధులు సరిపూటి రమణ, రమణ, నారాయణ స్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడునాగరాజు, రాష్ట్ర బెస్త సాధికార కార్యవర్గ సభ్యులు మెకా షణ్ముఖ నాయకులు టైలర్ శీన, రజాక్, పూలబాషా, జెయం బాషా, శిరీశాల రాంబాబు, సరిపూటి శ్రీకాంత్, యన్‌బికె.నారాయణస్వామి, కుళ్లాయప్ప, నాగరాజు నాయుడు, ఈడిగ మారుతి, గుడ్ సున్నం శ్రీనివాస్, వడ్డే పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్టియన్ మైనార్టీ వర్గాలను విస్మరించడం పట్ల వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన స్వామిదాస్

అనంతపురం అర్బన్, జూన్ 26 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రిస్టియన్‌మైనార్టీల సంక్షేమం గాలికి వదిలేశారని క్రిష్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనంతపురం పార్లమెంట్ క్రిష్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ మాట్లాడుతూ.. క్రైస్తవుడని చెప్పుకునే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవులకు చేస్తున్న మోసం ఇప్పటికైనా క్రైస్తవులు సిగ్గుతో తలదించుకునే పరిస్థితి తెచ్చాడని బాధపడుతున్నామన్నారు. ఈ ముఖ్యమంత్రి నాలుగేళ్లలో క్రైస్తవులకి చేసినంది ఏమీ లేకపోగా చర్చి పాస్టర్ల ను హింసించిన, చర్చిలను ధ్వంసం చేసినా, క్రిష్టియన్ మినిస్ట్రీస్ భూములను దోచుకున్నా, నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం అతేకాకుండా ఆయన ఒక శ్లోకం ఎత్తుకున్నాడు. నేను విన్నాను నేను ఉన్నాను అని చెప్పి క్రైస్తవులను నమ్మించి, రాష్ట్రంలో 70 శాతం ఉద్యోగస్తుల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసిలో ఉన్న క్రైస్తవ కుటుంబాలు దు:ఖసంద్రంలో ముంచేసి రాజకీయ స్వలాభం కొరకే అలంకార ప్రాయమైనటువంటి పదవులు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో క్రిష్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంద్రుస్, రాష్ట్ర కార్యదర్శి వన్నూరప్ప, పార్లమెంట్ అధికార ప్రతినిధి కుంటెన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి క్రిష్టియన్ సెల్ నేతలు

## డ్రగ్ అబూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్‌పై వర్క్‌షాప్

అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త

మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, బృహత్తర కార్యక్రమం నో డ్రగ్స్ డేలో భాగంగా ఎస్ఎస్‌బిఎన్ ఎయిడెడ్ జూనియర్ కాలేజ్, అనంతపురంలో డ్రగ్ అబూస్ అండ్ ఇల్లిసిట్‌ట్రాఫికింగ్‌పైన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో డా.కె.విశ్వనాథ్‌రెడ్డి మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలు, ప్రాణహాని గూర్చి విపులంగా వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్న లకు సమాధానం ఇచ్చారు. ఈ వర్క్‌షాప్ నకు డా.కె.నిర్మలమ్మ కార్యదర్శి, అద్నే ట్రస్ట్, ఎస్ఎస్‌బిఎన్ ఎయిడెడ్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.కె.ఎన్.రామ్మోహన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పలు కార్యక్రమాలు ఇంకా చేయాలని విద్యార్థులు, అధ్యాపకులు ఆకాంక్షించారు.



మాట్లాడుతున్న డా.కె.నిర్మలమ్మ

## మీ ఇంటి వద్దకే ప్రభుత్వం

అనంతపురం, జూన్ 26 ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అర్హత ఉండి కూడా చిన్నచిన సర్టిఫికెట్లు లేని కారణంగా ఆయా సంక్షేమ పథకాల లబ్ధి పొందలేక పోతున్న వారికి తక్షణ ఉపశమనం కోసం ఏర్పాటు చేసిందే జగనన్న సురక్ష కార్యక్రమం అని డిప్యూటీ మేయర్‌కొగటం విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నియోజకవర్గం 4 అండ్ 5 వార్డు పరిధిలోని 5, 7 సచివా లయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించి ఇచ్చిన ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ ట్రైనింగ్‌కార్యక్రమంలోకార్పోరేటర్ జయలలిత, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్స్, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, శివ ప్రజలు పాల్గొన్నారు.



డిప్యూటీ మేయర్‌కొగటం విజయభాస్కర్‌రెడ్డి

## పంటనష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం బీమా చెల్లించండి
### - రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తరిమెల నాగరాజు

గార్లదిన్నె, జూన్ 26 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టినటువంటి ర్యాలీలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు వ్యవసాయదా రులు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్‌కు వినతిపత్రం అందజేస్తూ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరి మెల నాగరాజు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెన్నారెడ్డి మాట్లాడుతూ.. 2022 ఖరీఫ్ సీజన్‌లో అతివృష్టి, అనావృష్టి వల్ల నష్టపోయినటువంటి పంటలకు పూర్తిగా నష్టపోవడం వల్ల ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకుని నష్టపరిహారం చెల్లించకపోకుండా ఇప్పటి వరకు జాప్యం చేయడం సమం జసం కాదని పంటలు పూర్తిస్థాయిగా దెబ్బ తినడం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోయినటువంటి రైతులు 2019 సంవత్సరంలో 46 మంది 2020లో 67 మంది 2014లో 44 మంది 2022లో 62 మంది రైతులు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని అతివృష్టి వల్ల కురిసినటువంటి వర్షానికి వేరుశనగ వరి మిరప, పత్తి, మొక్కజొన్న తదతర పంటలు వేలాది హెక్టార్ల లో నష్టపోయినందున ప్రభుత్వం వారికి పంట సాగులకు ముందస్తుగా పెట్టు బడులకు పంటల బీమా సహాయం అందజేయడం జరుగుతుందని మాటలు మాత్రమే తెలియజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శంకరనల్లప్ప రాముడు, ఓబ్లేసు లక్ష్మి దేవమ్మ, నాగమ్మ, ఓబులేసు, సిపిఎం పార్టీ నాయకులు రైతుల తదితరులు పాల్గొన్నారు.




వినతి పత్రం అంద జేస్తున్న దృశ్యం

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోండి
### - కలెక్టర్‌ను కోరిన బిజెపి నేత కనంపల్లి చిరంజీవిరెడ్డి



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న బిజెపి నేత చిరంజీవిరెడ్డి

అనంతపురం సిటీ, జూన్ 26 ప్రభాతవార్త

గత ఏడాది పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ యం.గౌతమిని బిజెపి రా ష్ట్ర కార్యదర్శి, అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవా రం నిర్వహించిన స్పందన కార్యక్రమ ంలో బాధిత రైతులతోకలిసి చిరంజీవిరెడ్డి, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఏడాది కణేకల్లు మండలానికి చెందిన రైతులు మిర్చి, పత్తి పంటలను సాగు చేసి నష్టపోయా రన్నారు. వీరికి ఏడాది కాలంగా పంట నష్ట పరిహారం అందడం లేదని, అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఏడాది కాలంగా రైతులు అనేక మార్లు అధికారులను కలిసినప్పటికీ వారిని పట్టించు కోలేదని ఇప్పటికైనా రైతులకు నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశా రు. స్పందించిన కలెక్టర్ 10 రోజుల్లోపు బాధిత రైతులకు న్యాయం చేస్తామని భరోసా కల్పించారని చిరంజీవిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి తోపాటు బిజెపి నేతలు నారాయణరెడ్డి, రవికుమార్, ఈశ్వర్, రాముతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## సుపరిపాలన అందిస్తున్న జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించండి.. - చీమల శ్రీనివాసులు

గార్లదిన్నె, జూన్ 26 ప్రభాతవార్త

గార్లదిన్నె జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైకాపా తెలియజేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అర్హతే ప్రామా ణికంగా సుపరిపాలన అందిస్తున్న జగన్‌ను మరోసారి రాష్ట్ర ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. జగనన్న మూడున్నర ఏళ్ల పాలనలో రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు లభించాయని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకునే నూతన ఒరవడికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలా అనే ఆలోచనతో పరిపాలన చేస్తే నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను వెలికి మరీ లబ్ది చేకూర్చాలని తెలియజేయడం సంతోషకరమని తెలిపారు. సచివాలయాలు నెలకొల్పి ప్రజలకు అనువైనటువంటి అన్ని రకాల సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికి వెళ్లి అందజేయాలనేటువంటి వాలంటీర్ల వ్యవస్థను నెలకొల్పడం జరిగిందని, ఇటీవలే జగనన్న సురక్ష పతకాన్ని ప్రారంభించి అర్హులైనటువంటి ప్రతి పేదవాడికి కులం మతం రాజకీయ పార్టీ భావాలను చూడకుండా సంక్షేమ పథకాలను వాలెంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా వాళ్ల గృహాలకు చేరవేయాలని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వారు తెలియజేస్తూ పారదర్శక పాలన అంటే ఇదేనని పేర్కొన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా మరోషారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.



చీమల శ్రీనివాసులు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం
### - మాజీ ఎంపిపి ముంటి మడుగు శ్రీనివాసరెడ్డి

గార్లదిన్నె, జూన్ 26 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామం హెచ్ఎల్‌సి కాలువ దగ్గర నివాసముంటున్న కోమలి గోపాల్ మృతి చెందినటు వంటి విషయాన్ని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శింగనమల నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యుడు, ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందినటువంటి కోమలి గోపాల్ మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపా యలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ అధైర్య పడకండి అండగా మేము ఉంటామని భరోసా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి డాబా జగదీష్ టిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య సుధాకర్‌రెడ్డి, రామచంద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

## చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలుతప్పవు
### సిఐ నాగార్జునరెడ్డి

బుక్కరాయసముద్రం, జూన్ 26 ప్రబాతవార్త

మండలంలో ఎక్కడైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో 21 మంది రౌడీ షీట ర్లను సిఐ నాగార్జునరెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ దగ్గర బైండోవర్ చేయటం జరిగిం ది. గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే విదంగ చేసిన వారిపై పీడి యాక్ట్‌న మోదు చేసి జరిమానంతోపాటు మండల బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు.



కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సిఐ నాగార్జునరెడ్డి

## ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం
### - ఉపాధ్యాయులకు గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని ఎపి వైఎస్ఆర్‌టిఎఫ్ విజ్ఞప్తి

అనంతపురం న్యూటౌన్, జూన్ 26 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 3వ శుక్రవారం అన్ని కలెక్టరేట్‌లలో, హెచ్‌ఒడిలలో గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. దీనిని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్‌టిఎఫ్ స్వాగతిస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలు పరిష్కారానికిమంచి మార్గం అని, రాష్ట్రంలో ఇలాంటి గ్రీవెన్స్ ఎ ఒక్క ముఖ్యమంత్రి ఇలాంటి మం చి నిర్ణయాలు ఎవరు చెయ్యలేద న్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌టిఎఫ్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబుళపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులుహెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వి.రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.వి.రమణారెడ్డి, ఉపాధ్యక్షులు చల్లా ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, BATHALAPALLI MAHAMMAD SHAMAZ (OLD NAME) S/O BATHALAPALLI KHALEEL RAHIMAN, RESIDENT OF 25-644-16A, PARTHASARATHI NAGAR, DHARMAVARAM 515671, SRI SATHYA SAI DISTRICT, ANDHRA PRADESH CHANGING MY NAME FROM **BATHALAPALLI MAHAMMAD SHAMAZ** (OLD NAME) TO **SHAIK MAHAMMED SHAMAAZ** (NEW NAME) HENCEFORTH I AM BEING CALLED AS **SHAIK MAHAMMED SHAMAAZ** FOR ALL PURPOSES.

(TH_ATP)

